**కాకినాడ జగన్నాథపురం నవంబర్ 21 తూర్పువాణి...** కాకినాడ జగన్నాథపురం అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. అనంతలక్ష్మి అధ్యక్షతన ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలు పై విద్యార్థులకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్ అవగాహన సదస్సు నిర్వహించారు. మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయమై తమ కుటుంబ సభ్యులకు మరియు తల్లితండ్రులకు తెలియజేయాలన్ని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్






ఎన్.రమేష్ తెలియజేసారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరుగు ప్రమాదాలు, జీబ్రా లైన్స్ లేని ప్రదేశాలలో రోడ్లను ఏవిధంగా దాటాలి, ట్రాఫిక్ సైన్స్ వలన ఉపయోగాలను రమేష్ తెలియజేసారు. ఆటోలలో పరిమితికి మించి ఎక్కువ మంది ప్రయాణించరాదని, ఆటోలలో వెనుకవైపు, మరియు ఆటో డ్రైవర్ కి ఇరువైపులా కూర్చోరాదని, బస్సులలో ఫుట్ పాత్ ప్రయాణం చేయరాదన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా అతి వేగముగా నడపడం వలన జరిగే ప్రమాదాలు, సీట్ బెల్ట్ పెట్టుకోకుండా వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి, బైక్ స్టంట్స్ చేయడం వలన కలుగు ప్రమాదాలు గురించి తెలిపారు. హెల్మెట్ పెట్టుకోకుండా మోటార్ సైకిల్స్ నడపడం వలన కలుగు ప్రమాదాలు, సడన్ డోర్ ఓపెన్ వలన జరుగు ప్రమాదాలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు వీడియోల రూపంలో చూపించి విద్యార్థినివిద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈవ్ టీసింగ్, మహిళల భద్రతల, ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్, వర్క్, డిజిటల్ అరెస్టు 112, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్-1ఎస్.ఐ బి.శంకర్ రావు మరియు ట్రాఫిక్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్స్ పి. లీన, జి. పావనిదేవి మరియు ఇంటర్న్షిప్ కో-ఆర్డినేటర్ ఎ. స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ు(కిలోకు)

46, పచ్చిమిర్చి- 40, 42, 60, ్- 56, దొండకాయలు- 26, ు- 28, చిక్కుళ్లు- 80, 100, 74, క్యాప్సికం- 76, బొబ్బర్లు- - 25, 30, అరటికాయ-5, 7, , 30.

# కాకినాడ

**నగరంలో సినిమాలు**

**గాంధీనగర్:** ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- ఆంధ్ర కింగ్ తాలూకా, మదువతరమా, జుటోపియా 2, ది ఫేస్ ఆఫ్ ది ఫేస్‌లెస్, దేవి మల్టీప్లెక్స్ 4స్క్రీన్- ఆంధ్ర కింగ్ తాలూకా, రివాల్వర్ రీటా, ప్రేమంటే, ఇట్లు మీ ఎదవ, లక్ష్మీ- జనతాబార్, సత్యగారి - ఆంధ్ర కింగ్ తాలూ సీఅం విజే తాలూ రాంబాయి రాంబాయి

## అక్షర సేద్యం.. అభ్యాస క్షేత్రం

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

విద్యార్థులు తరగతి గది పాఠాలకే పరిమితం కాకుండా, క్షేత్ర స్థాయిలోనూ నేర్చుకుంటేనే ఏ అంశంపైనా పట్టు సాధిస్తారు.



చీడిగలో నర్సరీని పరిశీలిస్తున్న విద్యార్థినులు

సమాజంపై అవగాహన కూడా పెరుగుతుంది. స్థానిక అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హార్టికల్చర్ విద్యార్థినులు నర్సరీల్లో, వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం, వివిధ రకాల పంటలు, పండ్లు, పూలు, ఇతర క్రోటాన్ మొక్కల సాగుపై తెలుసుకుంటున్నారు. కళాశాల అధ్యాపకులు డా.ఎం. సులక్షణ, కేవీఎస్ఎస్ ఈశ్వరి, ఎన్.పుష్ప సారథ్యంలో చీడిగలో నర్సరీల్లో గ్రాఫ్టింగ్, లేయరింగ్, కంటింగ్, మట్టి పరీక్షలు, నీటి వాడకం, మందు పిచికారి వంటి పలు అంశాలపై అవగాహన పెంచుకున్నారు. హైబ్రిడ్ మొక్కల తయారీ, గ్రీన్‌హౌస్, పాలీహౌస్ నిర్మాణాలపై మెలకువలు నేర్చుకుంటున్నారు.

### ప్రకృతి వ్యవసాయంతో మేలు



ప్రస్తుతం సాగులో అధిక మోతాదులో ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడడంతో భూసారం దెబ్బతింటోంది. దీనికి ప్రత్యామ్నాయంగా కొంతమంది రైతులు సేంద్రియ ఎరువుల తయారీపై, వాడకంపై ఆసక్తి చూపుతున్నారు. వాటి గురించి సమగ్రంగా తెలుసుకున్నాం. మన ఇళ్ల వద్ద కూడా మొక్కలు, ఆకుకూరలు, కాయగూరలు పెంచుకోవడానికి దోహదపడుతుంది.

-డి.హిమమాల, విద్యార్థిని

### విత్తన శుద్ధితో ప్రయోజనం



క్షేత్ర పర్యటనలో పలు అంశాలను నేర్చుకున్నాం. ఇటీవల రాజమహేంద్రవరం, కడియం, చీడిగ తదితర ప్రాంతాల్లోని పలు నర్సరీలను సందర్శించాం. అక్కడి రైతులను కలిసి ఆర్కిడ్‌లపై వివరాలు తెలుసుకున్నాం. అక్కడి నిర్వాహకులు మొక్కల పెంపకంతోపాటు పలు అంశాలపై అవగాహన కల్పించారు. విత్తన శుద్ధి, గ్రాఫ్టింగ్, లేయరింగ్ వంటివి నేర్చుకున్నాం.

-ఎం.లక్ష్మి, బీఎస్సీ తృతీయ

### గ్రీన్‌హౌస్, పాలిహౌస్‌లపై అవగాహన



వివిధ రకాల మొక్కలను ఏవిధంగా సంరక్షించాలి, ఎంత మోతాదులో వాటికి నీరు పోయాలి, చీడపురుగుల నుంచి ఏవిధంగా కాపాడుకోవాలనే అంశాలపై నేర్చుకున్నాం. మొక్కలు దెబ్బతినకుండా గ్రీన్‌హౌస్, పాలిహౌస్‌ల నిర్మాణాలపై రైతుల నుంచి తెలుసుకున్నాం.

-పి.లక్ష్మీప్రసన్న, విద్యార్థిని

ప్రజాశక్తి

## ఎఎస్‌డిలో స్పాట్ అడ్మిషన్స్

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.అనంతలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మూడో కౌన్సిలింగ్ అనంతరం మిగిలిన డిగ్రీ కోర్సుల సీట్లను స్పాట్ అడ్మిషన్స్ ద్వారా ఈ నెల 17 నుండి 20వ తేదీ వరకు భర్తీ చేస్తామని, విద్యార్థినులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

Date: 2025-11-18, Edition:Kakinada, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

ABN ఆంధ్రజ్యోతి



### అన్నవరం సత్యవతీదేవి కళాశాలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు

బోట్‌క్లబ్ (కాకినాడ), నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): జగన్నాథపురంలో గల అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ డాక్టర్ అనంతలక్ష్మి తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు డిగ్రీ కోర్సుల్లో సీట్లను భర్తీ చేస్తామన్నారు. ప్రతిరోజూ ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అడ్మిషన్లు నిర్వహిస్తామని, అభ్యర్థులు హాజరు కావచ్చన్నారు.

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

# ఏ.ఎస్.డి లో స్పాట్ అడ్మిషన్స్

**కాకినాడ గ్రేటర్ టుడే :** స్థానిక అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయని, మూడో కౌన్సిలింగ్ అనంతరం మిగిలిన డిగ్రీ కోర్సుల సీట్లను స్పాట్ అడ్మిషన్స్ ద్వారా ఈ నెల 17 నుండి 20వ తేదీ వరకు భర్తీ చేయబడునని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. అనంతలక్ష్మి తెలియజేశారు. స్పాట్ అడ్మిషన్స్ కొరకు దరఖాస్తు చేసుకునే విద్యార్థినులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఉదయం 10:00 గం. నుండి సాయంత్రం 5 గం. వరకు కళాశాలలో సంప్రదించవలెనన్నారు.

# హార్ట్ ఫుల్నెస్ ఎనేబుల్ లీడర్షిప్ మాస్టరి ప్రారంభం

## –ఆరు రోజుల సర్టిఫికేట్ కోర్స్



**కాకినాడ జగన్నాథపురం నవంబర్ 10 తూర్పువాణి...** కాకినాడ ఎ.ఎస్.డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హార్ట్ ఫుల్నెస్ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్నెస్ ఎనేబుల్ లీడర్షిప్ మాస్టరి అనే అంశంపై ఆరు రోజుల సర్టిఫికెట్ కోర్సు కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.అనంతలక్ష్మి అధ్యక్షతన డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాలినీ నాయర్ గ్లోబల్ లీడ్ (ఎల్.డి) హెచ్.టీ.సీ, తిరుమలరావు క్వాలిటీ ఇన్స్ట్రక్టర్ ఎఫ్.సి.ఐ, డా. నిహారిక, వసంత కుమార్ మేడికవర్ హాస్పిటల్స్ శశిరేఖ ఐడియల్ కాలేజ్ ఫ్యాకల్టీ ట్రైనర్స్ గా పాల్గొని విద్యార్థులకు మన సమాజాన్ని అర్థం చేసుకోవడానికి, సరైన నిర్ణయం తీసుకోవడానికి ప్రాణహుతి సహాయంతో హృదయ ఆధారిత ధ్యానం ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. మనల్ని మనం ఎలా నియంత్రించుకోవాలి మనస్సు మరియు హృదయాల మీద హార్మోన్ల ప్రభావం ఏ విధంగా ఉంటుంది, వాటిని ధ్యానం ద్వారా నియంత్రించుకునే ఆరు విషయాలపై ఈ ఆరు రోజుల సర్టిఫికెట్ కోర్సులో వివరించనున్నారు. ఈ కార్యక్రమ కో–ఆర్డినేటర్ గా కళాశాల చరిత్ర అధ్యాపకులు వై. సీతా మహాలక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. ఎం.సువర్చల, ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ ఎం. వసంతలక్ష్మి తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏ.ఎస్.డి కళాశాలలో ఘనంగా

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి



కాకినాడ జగన్నాథపురం నవంబర్ 11 తూర్పువాణి... కాకినాడ ఏ.ఎస్.డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వతంత్ర భారతదేశ తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతిని పురస్కరించుకుని చరిత్ర, ఆర్థిక శాస్త్రం మరియు రాజకీయ శాస్త్ర విభాగం 2025 నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. అనంతలక్ష్మి అధ్యక్షత మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశంలో ఆధునిక విద్యకు ఎలా పునాది వేశారో ఆమె వివరించారు. దేశ విద్యా వ్యవస్థను రూపొందించే కీలకమైన విద్యా సంస్థలు మరియు విధానాలను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) మరియు అనేక ఇతర జాతీయ సంస్థలు ఆయన దార్శనికతతో ఏర్పడ్డాయని ఆమె పేర్కొన్నారు. చరిత్ర అధ్యాపకురాలు వై. సీతామహాలక్ష్మి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం మరియు ఆయన సహకారాల గురించి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, పండితుడు మరియు దార్శనిక విద్యావేత్తగా ఆయన పాత్రను చెప్పారు. ఆజాద్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక వ్యక్తి మాత్రమే కాకుండా జాతీయ సమైక్యత మరియు లౌకికవాదానికి బలమైన న్యాయవాదని ఆమె పేర్కొన్నారు. ఈ సంవత్సరం జాతీయ విద్యా దినోత్సవం యొక్క ఇతివృత్తాన్ని ఆర్థిక శాస్త్ర అధ్యాపకురాలు జి. పావని దేవి వివరించారు. విద్య ద్వారా జ్ఞానం, సమానత్వం మరియు సాధికారత విలువలను నిలబెట్టమని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం సువర్చల, ఎల్.భాను తేజ మరియు పి.వి భువనేశ్వరి ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏ.ఎస్.డి కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు





కాకినాడ జగన్నాథపురం నవంబర్ 22 తూర్పువాణి... కాకినాడ జగన్నాథపురం అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల ప్రారంభం మరియు ఫ్రెషర్స్ డే వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. అనంతలక్ష్మి అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల పూర్వవిద్యార్థిని మరియు కోనసీమ జిల్లా ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ ఈ.వసంతలక్ష్మి విచ్చేసి విద్యార్థులు తమ భవిష్యత్తుకు సంబంధించిన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని తమ భవిష్యత్తును ఏ విధంగా తీర్చిదిద్దుకుని తమ కాళ్ళ మీద తాము నిలబడి సమాజంలో మంచి పేరు ఎలా తెచ్చుకోవాలో వివరిస్తూనే తన అనుభవాల ద్వారా విద్యార్థులలో స్ఫూర్తిని కలిగించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సువర్చల విద్యార్థులను ఉద్దేశించి ప్రథమ సంవత్సరం విద్యార్థులు అన్ని కార్యక్రమాలలోనూ ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. కళాశాల స్టూడెంట్ యూనియన్ కన్వీనర్ వై.సీతామహాలక్ష్మి, ఐక్యూ ఏసి కో-ఆర్డినేటర్ ఎం.వసంతలక్ష్మి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తదనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో మరియు కళాశాల పిడి లెక్చరర్ ప్రమీల రాణి పర్యవేక్షణలో నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ లో విద్యార్థులు ఉత్సాహంగా తమ గాన, నృత్య ప్రదర్శనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ యూనియన్ సభ్యులు సంజోత లీన, సులక్షణ మరియు విద్యార్థులు దుర్గా మానస, మౌనిక, ఖాదిరున్నీసా ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# కళాశాలలో 'స్వాగత' సందడి

భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకుని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి ఈ.వసంతలక్ష్మి సూచించారు. అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ వి.అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సువర్చల, స్టూడెంట్ కన్వీనర్ వై.సీతామహాలక్ష్మి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎం.వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

– న్యూస్‌టుడే
సాంబమూర్తినగర్ (కాకినాడ)








## ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

జన ప్రతిధ్వని / అన్నవరం

స్థానిక అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ రోజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. అనంతలక్ష్మి అధ్యక్షతన కళాశాల గ్రంథాలయ ఇన్చార్జి ఎం.సులక్షణ, లైబ్రరీస్ ఏకెవి.ఆచార్యులు ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ కవయిత్రి, ఆధ్యాత్మికవేత్త మోటివేషనల్ స్పీకర్ గుమ్మడి సావిత్రి ప్రసాద్‌ను ఆహ్వానించారు. ఆమె విద్యార్థులకు గ్రంథాలయం ప్రాముఖ్యతను, పుస్తక పఠనం వలన వ్యక్తిత్వాన్ని ఏ విధంగా తీర్చిదిద్దుకోవచ్చునో మహాత్ముల జీవిత చరిత్రలను వివరిస్తూ విద్యార్థులలో గ్రంథ పఠనాశక్తిని పెంపొందించారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పాఠశాల, కళాశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వము, పోస్టర్ ప్రజెంటేషన్ మొదలగు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎం.సువర్చల,ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఎం.వసంతలక్ష్మి ,సంతోశ, ప్రత్యూష,రూహీ యమున, డా.నాగమల్లిక, సీతామహాలక్ష్మి ఇతర అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై ఏ.ఎస్.డి విద్యార్థులకు అవగాహన

**కాకినాడ జగన్నాథపురం నవంబర్ 21 తూర్పువాణి...** కాకినాడ జగన్నాధపురం అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. అనంతలక్ష్మి అధ్యక్షతన ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలు పై విద్యార్థులకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్ అవగాహన సదస్సు నిర్వహించారు. మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయమై తమ కుటుంబ సభ్యులకు మరియు తల్లితండ్రులకు తెలియజేయాలన్ని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎన్.రమేష్ తెలియజేసారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరుగు ప్రమాదాలు, జీబ్రా లైన్స్ లేని ప్రదేశాలలో రోడ్డును ఏవిధంగా దాటాలి, ట్రాఫిక్ సైన్స్ వలన ఉపయోగాలను రమేష్ తెలియజేసారు. ఆటోలలో పరిమితికి మించి ఎక్కువ మంది ప్రయాణించరాదని, ఆటోలలో వెనుకవైపు, మరియు ఆటో డ్రైవర్ కి ఇరువైపులా కూర్చోరాదని, బస్సులలో ఫుట్ పాత్ ప్రయాణం చేయరాదన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా అతి వేగముగా నడపడం వలన జరిగే ప్రమాదాలు, సీట్ బెల్ట్ పెట్టుకోకుండా వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి, బైక్ స్టంట్స్ చేయడం వలన కలుగు ప్రమాదాలు గురించి తెలిపారు. హెల్మెట్ పెట్టుకోకుండా మోటార్ సైకిల్స్ నడపడం వలన కలుగు ప్రమాదాలు, సడన్ డోర్ ఓపెన్ వలన జరుగు ప్రమాదాలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు వీడియోల రూపంలో చూపించి విద్యార్థినివిద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈవ్ టీసింగ్, మహిళల భద్రతల, ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్, వర్క్స్, డిజిటల్ అరెస్టు 112, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్-1ఎస్.ఐ బి.శంకర్ రావు మరియు ట్రాఫిక్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్స్ పి. లీన, జి. పావనిదేవి మరియు ఇంటర్న్షిప్ కో-ఆర్డినేటర్ ఎ. స్వాతి తదితరులు పాల్గొన్నారు.






**శుక్రవారం 14-11-2025**

# హెల్మెట్, వందేమాతరంపై అవగాహన

**కాకినాడ బాలాజీ చెరువు నవంబరు 13 తూర్పువాణి...** వాహనదారుల హెల్మెట్ వాడకం, వందేమాతర గేయం ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీని కాకినాడ అన్నవరం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనంతలక్ష్మి అధ్యక్షతన కాకినాడ ట్రాఫిక్ పోలీసులు గురువారం నిర్వహించారు. కాకినాడ





జగన్నాథపురంలోని ఏఎస్డి ప్రభుత్వ మహిళా కళాశాల కాలేజీ విద్యార్థినులతో కలిసి గురువారం ఈ ర్యాలీని చేపట్టారు.

బాలాజీ చెరువు సెంటర్ నుంచి ప్రారంభమైన మెయిన్ రోడ్, జగన్నాథపురం పాత బ్రిడ్జి, చర్చి స్క్వేర్ సెంటర్ మీదుగా కాలేజీ వరకు సాగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ వన్ అండ్ టు సీఐలో ఎస్.రమేష్, రామారావు లు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్ని, హెల్మెట్ వాడకం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా వ్యక్తిగత భద్రతకు ఎంతో అవసరమని తెలిపారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రత తగ్గుతుందని, ప్రాణాలు రక్షించుకోవచ్చని చెప్పారు. బైక్‌లపై ట్రిపుల్ రైడింగ్, స్టంట్స్ చేయరాదని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్, జాబ్ ఆఫర్లు, డిజిటల్ అరెస్టులు వంటి వాటి గురించి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 112, 100, 1930, 1972 నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సువర్చల, కాకినాడ ఫిజికల్ డైరెక్టర్ కెప్టెన్ డాక్టర్ ప్రమీలరాణి, ఐక్యూ కోఆర్డినేటర్ ఎం వసంతలక్ష్మి, ఎన్సిసి క్యాడెట్స్, ఎన్సిసి యూనిట్, అధ్యాపకులు, ట్రాఫిక్- 1, 2 ట్రాఫిక్ ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడకం మరియు వందేమాతర గేయం ప్రాముఖ్యత పైన అవగాహన

**కాకినాడ గ్రేటర్ టుడే** : గురువారం కాకినాడ జగన్నాథపురం నందు ఉన్న ఏ ఎస్ డి గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజీ విద్యార్థిని లతో నడుచు కుంటూ ర్యాలీ నిర్వహించిన కాకినాడ ట్రాఫిక్ పోలీసులు ఈ యొక్క ర్యాలీ ని "హెల్మెట్ ఉపయోగం, మరియు వందేమాతర గేయం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన చేస్తూ ఈ ర్యాలీని నిర్వహించినారు. రోడ్ యాక్సిడెంట్లను తగ్గించాలని / నిర్మూలించాలనే ఉద్దేశంతోను, టూ వీలర్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ వాడకం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, వ్యక్తిగత భద్రతకూ అవసరమని తెలియజేయడం జరిగినది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని, ప్రమాదాల తీవ్రత తగ్గుతుందని వాహనదారులకు తెలియజేయడం జరిగినది. బైక్ ల పై ట్రిపుల్ రైడింగ్ మరియు బైక్ స్టంట్స్ వంటివి చేయరాదని, ఈ యొక్క ర్యాలీని కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ నుండి ప్రారంభించి - మెయిన్ రోడ్ - జగన్నాథపురం పాత బ్రిడ్జి -, చర్చి స్క్వేర్ సెంటర్- నుండి కాలేజీ వరకు నిర్వహించడం జరిగింది. సైబర్ నేరలలో భాగముగా:- ఆన్లైన్ మోసాలు,ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్/వర్క్స్ డిజిటల్ అరెస్టు 112/100, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్-1%ం%2 పి ఎస్, ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్, డి. రామారావు మరియు ట్రాఫిక్ యస్.ఐ లు హాజరు అయినారు



# ట్రాఫిక్ ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకం వందేమాతరం పై అవగాహన ర్యాలీ



కాకినాడ నేటి బ్రహ్మాస్త్రం నవంబర్ 13: హెల్మెట్ వాడకం మరియు వందేమాతర గేయం ప్రాముఖ్యత పైన అవగాహనా కల్పించు నిమిత్తం ఈ రోజు దివి. 13.11.2025 వ తేదిన కాకినాడ జగన్నాధపురం నందు ఉన్న కాలేజీ విద్యార్థిని లతో నడుచు కుంటూ కాకినాడ ట్రాఫిక్ పోలీసులు ర్యాలీ నిర్వహించారుఈ యొక్క ర్యాలీ ని "హెల్మెట్ ఉపయోగం, మరియు వందేమాతర గేయం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన చేస్తూ ఈ ర్యాలీని నిర్వహించినారు రోడ్ యాక్సిడెంట్లను తగ్గించాలని నిర్మూలించాలనే ఉద్దేశంతోను,టూ వీలర్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,హెల్మెట్ వాడకం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, వ్యక్తిగత భద్రతకూ అవసరమని తెలియజేయడం జరిగినది.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని, ప్రమాదాల తీవ్రత తగ్గుతుందని వాహనదారులకు తెలియజేయడం జరిగినది. బైక్ ల పై ట్రిపుల్ రైడింగ్ మరియు బైక్ స్టంట్స్ వంటివి చేయరాదని, ఈ యొక్క ర్యాలీని కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ నుండి ప్రారంభించి - మెయిన్ రోడ్ - జగన్నాధపురం పాత బ్రిడ్జి చర్చి స్క్వేర్ సెంటర్- నుండి కాలేజీ వరకు నిర్వహించారుసైబర్ నేరలలో భాగముగా:: ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్ మోసాలు,ఆన్లైన్ జాబ్స్/వర్క్స్ ,డిజిటల్ అరెస్టు 112/100, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్- ఇన్స్పెక్టర్ . రమేష్, . రామారావు మరియు ట్రాఫిక్ యస్.ఐ లు హాజరు అయినారు

# హెల్మెట్ వాడకం మరియు వందేమాతర గేయం ప్రాముఖ్యత పైన అవగాహన

కాకినాడ - వార్తా శ్రేణి : గురువారం కాకినాడ జగన్నాధపురం నందు ఉన్న ఏ ఎస్ డి గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజ్ విద్యార్థిని లతో నడుచు కుంటూ ర్యాలీ నిర్వహించిన కాకినాడ ట్రాఫిక్ పోలీసులు ఈ యొక్క ర్యాలీ ని "హెల్మెట్ ఉపయోగం, మరియు వందేమాతర గేయం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన చేస్తూ ఈ ర్యాలీని నిర్వహించినారు. రోడ్ యాక్సిడెంట్లను తగ్గించాలని / నిర్మూలించాలనే ఉద్దేశంతోను, టూ వీలర్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,హెల్మెట్ వాడకం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, వ్యక్తిగత భద్రతకూ అవసరమని తెలియజేయడం జరిగినది. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని, ప్రమాదాల తీవ్రత తగ్గుతుందని వాహనదారులకు తెలియజేయడం జరిగినది. బైక్ ల పై ట్రిపుల్ రైడింగ్ మరియు బైక్ స్టంట్స్ వంటివి చేయరాదని,ఈ యొక్క ర్యాలీని కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ నుండి ప్రారంభించి - మెయిన్ రోడ్ - జగన్నాధపురం పాత బ్రిడ్జి -, చర్చి స్క్వేర్ సెంటర్- నుండి కాలేజీ వరకు నిర్వహించడం జరిగింది.సైబర్ నేరలలో భాగముగా: - ఆన్లైన్ మోసాలు,ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్/వర్క్స్ డిజిటల్ అరెస్టు 112/100, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్-1%ь%2 వి ఎస్, ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్ డి. రామారావు మరియు ట్రాఫిక్ యస్.ఐ లు హాజరు అయినారు



# ఏ.ఎస్.డి లో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు





**కాకినాడ జగన్నాధపురం నవంబర్ 20 తూర్పువాణి...** కాకినాడ జగన్నాధపురం అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అనంతలక్ష్మి అధ్యక్షతన కళాశాల గ్రంథాలయ ఇన్చార్జి ఎం.సులక్షణ మరియు లైబ్రరీన్ ఎకెవి.ఆచార్యుల ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ కవయిత్రి, ఆధ్యాత్మికవేత్త మోటివేషనల్ స్పీకర్ అయిన గునుపూడి సావిత్రి ప్రసాద్ ని ఆహ్వానించగా ఆమె విద్యార్థులకు గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యతను, పుస్తక పఠనం వలన వ్యక్తిత్వాన్ని ఏ విధంగా తీర్చిదిద్దుకోవచ్చునో మహాత్ముల జీవిత చరిత్రలను వివరిస్తూ విద్యార్థులలో గ్రంథ పఠనాశక్తిని పెంపొందించారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పాఠశాల, కళాశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వము, పోస్టర్ ప్రజెంటేషన్ మొదలగు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎం.సువర్చల, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ ఎం.వసంతలక్ష్మి, సంజోత, ప్రత్యూష, ఝాన్సీ యమున, డా.నాగమల్లిక, సీతామహాలక్ష్మి ఇతర అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net



# వందేమాతరం.. పలికింది ఈతరం

వందేమాతరం గొప్పదనాన్ని వివరిస్తూ కాకినాడ జగన్నాథపురంలో గల అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు జాతీయ జెండాలతో గురువారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శిరస్త్రాణం వినియోగంపైనా అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ డా. వి. అనంతలక్ష్మి,వైస్ ప్రిన్సిపల్ డా. ఎం. సువర్చల, పీడీ డాక్టర్ ప్రమీలరాణి, ట్రాఫిక్ సీఐలు బి. రమేష్, డి. రామారావు, కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎం. వసంతలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)**

Date : 14/11/2025 EditionName : ANDHRA PRADESH( KAKINADA ) PageNo :

PEN POWER 24 NEWS

PEN POWER పెన్ పవర్ पेन पवर

# హెల్మెట్ వాడకం- భద్రతకు బలం





- వందేమాతరం గేయానికి గౌరవం

కాకినాడ, నవంబర్ 13 పెన్ పవర్:

epaperpenpower.in
14 Nov 2025 - Page 4

శుక్రవారం 14-11-2025

## హెల్మెట్, వందేమాతరంపై అవగాహన





సాంబమూర్తినగర్: గ్రంథాలయంలో పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వి.అనంతలక్ష్మి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఇన్ చార్జి ఎం.సులక్షణ, లైబ్రేరియన్ ఎకేవీ ఆచార్యుల ఆధ్వర్యంలో గురువారం విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ కవయిత్రి గునుపూడి సావిత్రి ప్రసాద్ గ్రంథాలయ ప్రాముఖ్యం, పుస్తక పఠనం ద్వారా వ్యక్తిత్వాన్ని ఏవిధంగా తీర్చిదిద్దుకోవచ్చో వివరించారు. విద్యార్థినులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

# అక్షరం.. వికాసం.. విజ్ఞానం

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఇందులో భాగంగా నగర వీధుల్లో పుస్తక పఠనంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థినులకు పోస్టర్ ప్రజంటేషన్‌తోపాటు వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు. అరుదైన వాటితో పాటు మొత్తం 400 పుస్తకాలకు పైగా ఇక్కడ ఉన్నాయి. వాటిని పలు పాఠశాలలకు నుంచి విద్యార్థులు వచ్చి తిలకించి, వాటిలో విశేషాలను తెలుసుకుంటున్నారు.



ప్రదర్శనలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థినులు

### ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది



పుస్తకాలు చదివితే ఆలోచన శక్తి పెరుగుతుంది. ఏ సమస్య వచ్చినా సత్వరమే పరిష్కరించగలం. జ్ఞానం, తెలివి తేటలు పెరగడంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. ఇక్కడ అతి విలువైన, ముఖ్యమైన వాటిని అందుబాటులో ఉంచారు. పుస్తకాలతో పాటు, ప్రతిరోజూ పత్రికలు చదవడం దినచర్యలో భాగం చేసుకున్నా.

**- ఓలేటి దేవి నూకాంబిక, తొమ్మిదో తరగతి**

### ఎంతో బావుంది



పుస్తక పఠనంతో ఎంతో విజ్ఞానం పెంపొందుతోంది. ఐదో తరగతి నుంచి గ్రంథాలయానికి వెళ్లడం అలవాటు చేసుకున్నాను. కేవలం పాఠశాలలో చదివే పుస్తకాలే కాకుండా ఇతర వాటిని చదివితే ఎంతో నేర్చుకోవచ్చు. ఏఎస్‌డీ కళాశాలలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన బాగుంది.

**- పి.భవ్య కారుణ్య, ఎనిమిదో తరగతి**

### ఎంతో నేర్చుకోవచ్చు..



పుస్తక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. కళాశాలలో పాఠ్యాంశాలతో పాటు ఇతర పుస్తకాలు చదవడం ద్వారా చదువు విలువ తెలుస్తుంది. గ్రంథాలయాల ద్వారా విజ్ఞానం పెంపొందుతుంది. మాలాంటి వారికి ఇలాంటి పుస్తక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయి.

**- కె.ప్రణతి, తొమ్మిదో తరగతి**

### భవిష్యత్తుకు పునాది



పుస్తక ప్రదర్శన స్ఫూర్తితో గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకున్నా. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన పుస్తకాలు రాబోయే పరీక్షలకు, పోటీ పరీక్షలకు ఉపయోగపడతాయి. చిన్నతనం నుంచే అందరూ గ్రంథాలయాలకు వెళితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. భవిష్యత్తుకు మంచి పునాది పడుతుంది.

**-కె.సాయి ధన జోషిత, తొమ్మిదో తరగతి**

ప్రశ్నించే హక్కు...
# జనసేన
www.janasenanews.in
తెలుగు వార్తా పత్రిక
ఆంధ్రప్రదేశ్ | అమరావతి | శుక్రవారం 14 నవంబర్ 2025 | సంపుటి : 10 | సంచిక :305 | పేజీలు :12 | వెల : రూ. 3/- | RNI NO : APTEL/2014/59326
Circulated at : Hyderabad, Guntur, Vijayawada, Prakasam, Anantapur, Nellore, YSR Kadapa, Visakhapatnam, East & West Godavari Districts.




# కాకినాడలో హెల్మెట్ వాడకం, వందేమాతర గేయం ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ



కాకినాడ, జనసేన ప్రతినిధి, నవంబర్ 13: హెల్మెట్ వాడకం మరియు వందేమాతర గేయం ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాకినాడ ట్రాఫిక్ పోలీసులు గురువారం ఒక ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీని జగన్నాథపురం వద్ద ఉన్న ఏ ఎస్ డి ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులతో కలిసి చేపట్టారు. ర్యాలీని బాలాజీ చెరువు సెంటర్ వద్ద ప్రారంభించి, మెయిన్ రోడ్, జగన్నాథపురం పాత బ్రిడ్జి, చర్చి స్క్వేర్ సెంటర్ మీదుగా కాలేజీ వరకు కొనసాగించారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థినులు హెల్మెట్ వాడకం ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తూ, రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ హెల్మెట్ వాడకం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా వ్యక్తిగత భద్రతకు కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. అలాగే బైక్‌లపై మూడు మంది ప్రయాణించడం, స్టంట్లు చేయడం వంటి ప్రమాదకర చర్యలను నివారించాలని సూచించారు. కార్యక్రమంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్‌లు, ఆన్లైన్ ఉద్యోగ మోసాలు, డిజిటల్ అరెస్టులు వంటి మోసాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో 112, 100, 1930, 1972 నంబర్లకు కాల్ చేయాలనే సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్-1 మరియు 2 పోలీస్ స్టేషన్‌ల సీఐలు ఎం. రమేష్, డి. రామారావు, ట్రాఫిక్ ఎస్.ఐలు మరియు పోలీసులు హాజరయ్యారు.